క్లుప్తంగా

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం, పీఈటీ

ఉండి: వచ్చేనెల 10 నుండి 12 వరకు తెనాలిలో జరిగే రాష్ట్రస్థాయి అండర్–17 హ్యాండ్‌బాల్ పోటీలకు ఎన్నార్పీ అగ్రహారం జడ్పీ హైస్కూల్ విద్యార్థులు పి. చంద్రశేఖర్‌నాయుడు, డి. మనోజ్ ఎంపికైనట్లు హెచ్‌ఎం ఎస్. వెంకటేశ్వరరావు తెలిపారు. ఏలూరులో జరిగిన ఉమ్మడి జిల్లా జట్ల ఎంపికలో వీరు ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులను, వారిని తీర్చిద్దిన పీఈటీ కె. వెంకటేశ్వరరావును పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. చదువుతో పాటు క్రీడలకు కూడా మంచి భవిష్యత్ ఉంటుందని, విద్యార్థులు రెండింటిలోనూ రాణించాలని హెచ్‌ఎం సూచించారు.

గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

మృతదేహాన్ని బయటకు తీసుకువస్తున్న ఎన్డీఆర్‌ఎఫ్ బృందం

చింతూరు: ఘాట్ రోడ్డులోని వ్యూ పాయింట్ వద్ద సోకిలేరు వాగులో ఆదివారం గల్లంతైన బుంగా బాల వందన్ (18) మృతదేహం మంగళవారం నదిలో లభ్యమైంది. భీమవరానికి చెందిన బాల వందన్ విహారయాత్రకు కుటుంబ సభ్యులతో వ్యూ పాయింట్ వద్దకు వచ్చి సోకిలేరు వాగులో గల్లంతైన విషయం తెలిసిందే. రెండు రోజులుగా అతడి ఆచూకీ కోసం సీఐ గోపాలకృష్ణ, ఎస్సై నాసిర్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎన్డీఆర్‌ఎఫ్ బృందం గాలింపు చర్యలు చేపట్టగా మృతదేహం లభ్యమైంది.

వలస పక్షులతో కొల్లేరు కళకళ

- నిండుకుండలా ఆటపాక పక్షుల విహార కేంద్రం
- మూడు నెలల తర్వాత బోటు షికారు
- పెలికాన్, పెయింటెడ్ స్టార్క్ పక్షుల కేరింతలు

ఆటపాక పక్షుల కేంద్రంలో పక్షుల కేరింతలు

నిండుకుండలా ఆటపాక పక్షుల కేంద్రం చెరువు

కైకలూరు: పక్షి ప్రేమికుల స్వర్గధామమైన ఏలూరు జిల్లా ఆటపాక పక్షుల విహార కేంద్రం కొత్త అందాలను సంతరించుకుంది. ప్రతిఏటా అక్టోబరు నుంచి మార్చి వరకు విదేశీ వలస పక్షులు ఇక్కడకు వచ్చి సంతానోత్పత్తి జరుపుకుంటాయి. ప్రస్తుతం ఈ కేంద్రానికి పక్షుల రాక మొదలైంది. ఇటీవల కురిసిన వర్షాలకు విహార చెరువు నిండుకుండలా మారింది. అటవీశాఖ ఏర్పాటు చేసిన కృత్రిమ ఇనుప స్టాండ్లపై అరుదైన పెలికాన్లు, పెయింటెడ్ స్టార్క్ పక్షుల రెక్కల చప్పుళ్లు కనువిందు చేస్తున్నాయి. మూడు నెలల విరామం తర్వాత పర్యాటకుల కోసం బోటు షికారును తిరిగి ప్రారంభించారు.

విస్తీర్ణం

ఆటపాక విహార కేంద్రంలో 280 ఎకరాల విస్తీర్ణంలో పక్షుల చెరువు ఉంది. పక్షుల కోసం అటవీశాఖ 152 కృత్రిమ ఇనుప స్టాండ్లు ఏర్పాటు చేయగా, పాడైన 32 స్టాండ్ల స్థానంలో కొత్తవి అమర్చారు. పక్షుల అందాలను దగ్గర నుంచి వీక్షించడానికి మూడు బోట్లు అందుబాటులో ఉన్నాయి.

పక్షుల అత్తారిల్లు కొల్లేరు

రెండు తెలుగు రాష్ట్రాల్లో రామ్‌సర్ సదస్సు గుర్తించిన ఏకైక చిత్తడి నేలల ప్రాంతం కొల్లేరు. ఇది 2,22,300 ఎకరాల్లో విస్తరించి ఉంది. జిల్లాల్లో ఆటపాక, మాదవాపురం పక్షుల విహార కేంద్రాలు ప్రసిద్ధమైనవి. కైకలూరు మండలం ఆటపాకలో పెలికాన్ పక్షులు అధికంగా రావడంతో దీనిని 'పెలికాన్ ప్యారడైజ్' అంటారు. రాష్ట్ర ప్రభుత్వం పెలికాన్‌ను అటవీశాఖ అంబాసిడర్‌గా గుర్తించింది.



మ్యూజియంలో ఆకట్టుకుంటున్న చిత్రాలు

మంగళవారం బోటు షికారుకు వెళుతున్న కుటుంబం

విదేశీ అతిథులు

కొల్లేరులో మొత్తం 210 పక్షి జాతులు సంచరిస్తుండగా, వీటిలో రష్యా, బ్రిటన్, సైబీరియా, బంగ్లాదేశ్, నైజీరియా, ఆస్ట్రేలియా, శ్రీలంక తదితర దేశాల నుంచి 71 జాతులకు చెందిన సుమారు 1.20 లక్షల వలస పక్షులు వస్తాయని అంచనా.

ప్రధాన వలస పక్షులు

కామన్ శాండ్ పైపర్ (ఉల్లంకి పిట్ట), బ్లాక్ కింగ్‌ఫిషర్ (నల్లతల బుచ్చిగాడు), నార్తరన్ ఫిన్‌టైల్(సూది తోక బాతు), రెడ్ క్రిస్టడ్ ఫోచర్డ్ (ఎర్రతల చిలుక), కామన్ రెండ్ షాంక్ (ఎర్రకాళ్ళ ఉల్లంకి), కాస్నియడ్ టర్న్ (సముద్రపు కాకి), గ్రేటర్ శాండ్ ప్లోవర్ (పెద్ద ఇసుక ఉల్లంకి), డూప్ (ఈల వేసే పెద్ద చిలువ), గుల్ బిల్ టర్న్ (గౌరి కాకి ముక్కు రేవు పిట్ట), బ్రాహ్మణి షెల్ డక్ (బాపన బాతు), మార్స్ శాండ్‌పైపర్ (చిత్తండి ఉల్లంకి), గ్రేట్ వైట్ పెలికాన్ (తెల్ల చిలువ బాతు) వంటివి ఇక్కడకు విచ్చేస్తాయి.

ఆటపాక పక్షుల కేంద్రం ప్రవేశ రుసుం ఇలా..

	దేశీయులు	విదేశీయులు
1. పెద్దలు(ఒకరికి)	రూ.40	రూ.100
2. పిల్లలు(ఒకరికి)	రూ.20	రూ.50
3. కెమెరా	రూ.500	రూ.500
4.ఫొటోషూట్	రూ.3,000	రూ.3,000
5. బోటింగ్(6గురు)	రూ.600	రూ.600

నోట్: డాక్యుమెంటరీ, ఎంటర్‌టైన్‌మెంట్, షూటింగ్‌లు నిషేధం. పక్షి నమూనా మ్యూజియం, పిల్లల ఆటలడే పార్కు, వాచ్‌టవర్లు అందుబాటులో ఉన్నాయి.

సందర్శించు వేళలు..

ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు.

రూట్: విజయవాడ – నరసాపురం రైల్వే రూటులో కైకలూరు రైల్వేస్టేషన్ దిగి ఆటోలో 3 కిలోమీటర్ల దూరంలో ఆటపాక పక్షుల కేంద్రం చేరవచ్చు.

ఏలూరు – భీమవరం రూట్‌లో ఆర్టీసీ పాసింజర్ బస్సుల్లో ఆటపాకలో దిగి నడుచుకుంటూ పక్షుల కేంద్రం చేరవచ్చు.

కైకలూరు నుంచి ఆటోలు అందుబాటులో ఉంటాయి.

పక్షుల వీక్షణకు అనువైన కాలం

ఆటపాక పక్షుల విహార కేంద్రాన్ని వీక్షించడానికి ఇదే అనువైన కాలం. ఇప్పటికే పక్షుల సంఖ్య పెరిగింది. బోటు షికారును అందుబాటులోకి తెచ్చాం. దెబ్బతిన్న ఇనుప స్టాండ్లకు మరమ్మతులు చేసి, కొత్తవి అమర్చాం. పక్షుల కేంద్రంలో పక్షి నమూనా మ్యూజియం ఆకట్టుకుంటుంది. కొల్లేరులో విహరించే పక్షులు విశేషాలు అటవీశాఖ సిబ్బంది వివరిస్తారు.

– కే.రామలింగాచార్యులు, అటవీశాఖ రేంజర్, కైకలూరు

దర్భగూడెంలో వ్యక్తి హత్య

దర్భగూడెం గుడి వద్ద రక్తపు మడుగులో వెంకయ్య మృతదేహం

బుట్టాయగూడెం: జీలుగుమిల్లి మండలంలోని దర్భగూడెం బాపూజీ కాలనీలో పి.వెంకయ్య అనే వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. గ్రామ సమీపంలోని గుడి వద్ద నిద్రిస్తున్న ఆయనపై దుండగులు దాడి చేసి హతమార్చినట్లు సమాచారం. తెల్లవారుజామున రక్తపు మడుగులో పడి ఉన్న వెంకయ్యను గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలవరం డీఎస్పీ జయకృష్ణ, సీఐ యాదగిరి, ఎస్సై క్రాంతికుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నారు. అలాగే డాగ్ స్క్వాడ్‌ను రప్పించి క్లూస్ సేకరిస్తూ, హత్యకుగల అసలు కారణాలను వెలికితీసే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేసినట్లు వారు తెలిపారు.

మద్యం మత్తులో లారీ డ్రైవర్ ఆత్మహత్య

పెంటపాడు: మద్యం మత్తులో ఓ లారీ డ్రైవర్ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పెంటపాడు ఏఎస్సై రాజేంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. వెలంపేటకు చెందిన అగ్గల సింహాద్రి (26) లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతనికి ఏడేళ్ల క్రితం వివాహం కాగా, భార్యతో పాటు కుమారుడు అంకిత్ ఉన్నారు. పూర్తిగా మద్యానికి బానిసైన సింహాద్రి ఆ మత్తులో తరచూ భార్యను, కన్న తల్లిదండ్రులను అసభ్య పదజాలంతో దూషిస్తూ కొట్టేవాడు. భర్త ప్రవర్తనను భరించలేక కొంతకాలం క్రితం భార్య పుట్టింటికి వెళ్లిపోగా, కుమారుడు పెంటపాడులోని సింహాద్రి సోదరి వద్ద ఉంటున్నాడు. అయినప్పటికీ సింహాద్రి ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాకపోగా ఇంటివద్ద తల్లిదండ్రులతో పాటు అమ్మమ్మను కూడా దుర్భాషలాడేవాడు. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం కుటుంబంలో మరోసారి గొడవ జరిగింది. ఈ క్రమంలో తన తల్లిని భయపెట్టాలనే ఉద్దేశంతో సింహాద్రి ఇంట్లోకి వెళ్లి గడియ పెట్టుకుని, టవల్‌తో ఫ్యాన్‌కు ఉరివేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కేకలు, రోదనలు విన్న స్థానికులు వెంటనే అక్కడకు చేరుకుని తలుపులు పగులగొట్టి మృతుడిని కిందకు దించారు. అనంతరం 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా.. అప్పటికే అతను మృతి చెందినట్లు సిబ్బంది నిర్ధారించారు. ఈ ఘటనపై నిడదవోలులో ఉంటున్న మృతుడి మేనమామ కాయల గణేష్ పెంటపాడు పోలీసులకు సమాచారం అందించారు. ఏఎస్ఐ రాజేంద్ర కేసు నమోదు చేసి, ఎస్సై కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

దస్తావేజు లేఖరి అనుమానాస్పద మృతి

ఏలూరు టౌన్: ఏలూరు నగర శివారు శనివారపుపేట ప్రాంతంలో దస్తావేజు లేఖరి అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. శనివారపుపేట జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంతానికి చెందిన వల్లి శివరామకృష్ణ (44)కు భార్య, కుమార్తె ఉన్నారు. ఆయన ఏలూరు రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయం వద్ద దస్తావేజు లేఖరిగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. శివరామకృష్ణ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున గ్యాస్ నొప్పి అధికం కావడంతో, దానిని తగ్గించే మందును ఆయన అధిక మోతాదులో తాగారని, ఆ తర్వాత నిద్రలోకి జారుకుని మంచంపై నుంచి కిందపడిపోవడంతో తలకు తీవ్ర గాయమైందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం ఏలూరు సర్వజన ఆసుపత్రికి (జీజీహెచ్) తరలించగా.. వైద్యులు చికిత్స అందిస్తుండగా ఆయన మృతిచెందారు. ఈ సంఘటనపై మృతుడి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏలూరు త్రీటౌన్ పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు జీజీహెచ్ మార్చురీకి తరలించారు.

మహిళపై దాడికి పాల్పడిన వ్యక్తికి జైలు శిక్ష

జంగారెడ్డిగూడెం (చింతలపూడి): మహిళపై దాడికి పాల్పడిన వ్యక్తికి జైలు శిక్ష విధిస్తూ జంగారెడ్డిగూడెం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి మంగళవారం తీర్పు వెలువరించినట్లు ఎస్సై షేక్ జబ్బీర్ తెలిపారు. లక్కవరం పోలీసు స్టేషన్ పరిధికి చెందిన బాధితురాలు తన ఇంటి వద్ద ఉన్న సమయంలో, బసవరాజు అనే వ్యక్తి వచ్చి వివాహం, భరణం విషయంలో వాగ్వాదానికి దిగాడు. ఈ క్రమంలో ఆమెపై విచక్షణారహితంగా దాడి చేసి, అమర్యాదకరంగా ప్రవర్తించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో ముద్దాయికి ఏడాది సాధారణ జైలు శిక్ష, రూ. 11 వేలు జరిమానా విధించారు. నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన సీఐ ఎంవీ సుభాష్, ఎస్సై జబ్బీర్, పోలీసు సిబ్బందిని పలువురు అభినందించారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా (बैंक ऑफ़ बड़ौदा / Bank of Baroda)

ROSAR బ్రాంచ్: నం. 3-5-822/5, మొదటి అంతస్తు, హైదరగూడ మెయిన్ రోడ్, హైదరగూడ, హైదరాబాద్–500029. ఇమెయిల్: vjahyd@bankofbaroda.co.in, వెబ్‌సైట్: www.bankofbaroda.com

SARFAESI చట్టం 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన

అనుబంధం IV-A & II-A (రూల్ 9(1)కు నిబంధనలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 9(1)కు నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ–వేలం అమ్మకం ప్రకటన.

రుణగ్రహీత/లు, గ్యారంటార్/లు మరియు తనఖాదారు/లు: మెస్సర్స్ జి.వి.రెడ్డి (దాని భాగస్వాములు/ గ్యారంటార్లచే ప్రాతినిధ్యం వహించబడుతున్న భాగస్వామ్య సంస్థ : శ్రీ గుడిమెట్ల విజయ భాస్కర్ రెడ్డి, శ్రీ గుడిమెట్ల సతీష్ కుమార్ రెడ్డి మరియు శ్రీమతి గుడిమెట్ల వెంకట శిరీష కుమారి), అందరి నివాసం : నం.6-3-345/1, ఫ్లాట్ నం.102, మేఘనా రెసిడెన్సీ, ద్వారకాపురి కాలనీ, రోడ్ నం.1, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ–500028, శ్రీ గుడిమెట్ల సతీష్ కుమార్ రెడ్డి (భాగస్వామి మరియు గ్యారంటార్), 4-44-8-9, జివి రెడ్డి స్ట్రీట్, పి అండ్ టి కాలనీ, తాడేపల్లిగూడెం, ఆంధ్రప్రదేశ్–534101, శ్రీ గుడిమెట్ల విజయ భాస్కర్ రెడ్డి, (భాగస్వామి మరియు గ్యారంటార్), ఫ్లాట్ నం.401, పి.నం.62, జ్యోతి సాయి గణేష్ అపార్ట్‌మెంట్స్, శాంతినగర్, హైదరాబాద్ – 500034, శ్రీమతి గుడిమెట్ల వెంకట శిరీష కుమారి (భాగస్వామి మరియు గ్యారంటార్), ఇంటి నం.6-115సి, పోస్టాఫీస్ రోడ్, శేషవాణి గారి ఇల్లు, అత్తిలి, పశ్చిమ గోదావరి, శ్రీ తేతలి సుబ్బిరెడ్డి (గ్యారంటార్) ఇంటి నం.102-3/3, ఎన్క్ లే అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం–530013, శ్రీమతి కోనాల విజయ గంగా భవాని (గ్యారంటార్), ఇంటి నం.6-3-345/1, ఎఫ్ నం. 102, మేఘనా రెసిడెన్సీ, రోడ్ నం.1, బంజారాహిల్స్, హైదరాబాద్–500034, శ్రీమతి మేడపాటి సాయి కుమారి (గ్యారంటార్), 4-44-8-9, జివి రెడ్డి స్ట్రీట్, పి అండ్ టి కాలనీ, తాడేపల్లిగూడెం, ఆంధ్రప్రదేశ్–534101 వారి నుండి బ్యాంక్ ఆఫ్ బరోడా, రోజర్ బ్రాంచ్, హైదరాబాద్ సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించాల్సిన బకాయి 28.09.2026 నాటికి మొత్తం రూ.2,94,42,908.12/- (రెండు కోట్ల తొంభై నాలుగు లక్షల నలభై రెండు వేల తొమ్మిది వందల ఎనిమిది రూపాయల పన్నెండు పైసలు మాత్రమే) మరియు 29.09.2026 నుండి దానిపై తదుపరి వడ్డీ ప్లస్ వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులను రికవరీ చేయడానికి సెక్యూర్డ్ క్రెడిటార్(ల)కు తనఖాపెట్టిన/ చార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులు బ్యాంక్ ఆఫ్ బరోడా, రోజర్ బ్రాంచ్, హైదరాబాద్ అధీకృత అధికారి, సెక్యూర్డ్ క్రెడిటార్‌చే నిర్మాణాత్మక స్వాధీనం చేసుకోబడిన స్థిరాస్తులు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన 28.10.2026న విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(ల)కు మరియు గ్యారంటార్(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

స్థిరాస్తుల వివరణ

శ్రీ జి. సతీష్ కుమార్ రెడ్డి మరియు శ్రీ జి. విజయ భాస్కర రెడ్డికి చెందివుండి పశ్చిమగోదావరి, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, వాసవి క్లబ్ పార్క్ ఎదురుగా, పి అండ్ టి కాలనీ, వార్డు నం.10, ఆర్.యస్. నం. 380, డోర్ నం. 4-44-8 (కొత్త) వద్ద 403.78 చ.గజాల విస్తీర్ణం గల భూమి మరియు 5202 చ.అ.ల బిల్టప్ ఏరియాతో దానిపై భవనం (జి+2)తో నివాస భూమి మరియు భవనం. సరిహద్దులు : ఉత్తరం : ఎ. రమాదేవి భూమి, దక్షిణం : వెంకటేష్ మరియు కె. సత్యనారాయణ భూమి, తూర్పు : ఎ. నరసింహ మూర్తి భూమి, పశ్చిమం : మున్సిపల్ రోడ్.

రిజర్వు ధర : రూ. 1,15,40,000/- ; బయానా : రూ. 11,54,000/- ; బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 1,00,000/-

శ్రీ జి. సతీష్ కుమార్ రెడ్డి మరియు శ్రీ జి. విజయ భాస్కర రెడ్డికి చెందివుండి పశ్చిమగోదావరి, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, సత్యవతి నగర్, వార్డు నం.11, ఎల్.పి. నం. 69/86, డోర్ నం. 7-44-1, ఆర్.ఎస్. నం. 296, ఫ్లాట్ నం.26 వద్ద గల 274 చ.గజాల విస్తీర్ణం గల ఖాళీ నివాస భూమి. సరిహద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నం. 25(61'8"), దక్షిణం : ఫ్లాట్ నం. 27లోని సైట్, తూర్పు : ఫ్లాట్ నం. 32లోని సైట్, పశ్చిమం : 33 అ.వెడల్పు రోడ్.

రిజర్వు ధర : రూ. 30,00,000/- ; బయానా : రూ. 3,00,000/- ; బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 50,000/-

శ్రీ జి. సతీష్ కుమార్ రెడ్డి మరియు శ్రీ జి. విజయ భాస్కర రెడ్డికి చెందివుండి పశ్చిమగోదావరి, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, వార్డు నం.11, కర్రి నర్సింహరావు నగర్, హెచ్/ఓ కర్రి సత్యవతి నగర్‌లో ఫ్లాట్ నం. 32, ఎల్.పి. నం. 69/86-ఎ, డోర్ నం. 7-44-1, ఆర్.ఎస్. నం. 296, ఫ్లాట్ నం. 32 వద్ద గల 267.20 చ.గజాల విస్తీర్ణం గల నివాస భూమి. సరిహద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నం. 31లోని సైట్, దక్షిణం : ఫ్లాట్ నం. 33లోని సైట్, తూర్పు : 40అ. వెడల్పు లేవుట్ రోడ్, పశ్చిమం : ఫ్లాట్ నం. 26.

రిజర్వు ధర : రూ. 29,20,000/- ; బయానా : రూ. 2,92,000/- ; బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 50,000/-

శ్రీ జి. సతీష్ కుమార్ రెడ్డి మరియు శ్రీ జి. విజయ భాస్కర రెడ్డికి చెందివుండి పశ్చిమగోదావరి, అత్తిలి మండలం, కొమ్మర గ్రామం, పంచాయతీ వద్ద గల ఆర్.ఎస్. నం. 256/11, 282/2లో డోర్ నం. 3-160(కొత్త) వద్ద గల 232.8 చ.గజాల విస్తీర్ణం గల నివాస భూమి మరియు భవనం. సరిహద్దులు : ఉత్తరం : ఇంటి భాగం – సి షెడ్యూల్, దక్షిణం : ఇరిగేషన్ కెనాల్/ఇంటి భాగం – డి షెడ్యూల్, తూర్పు : జి. వెంకట రెడ్డి భూమి, పశ్చిమం : జెడ్పి. రోడ్.

రిజర్వు ధర : రూ. 10,80,000/- ; బయానా : రూ. 1,08,000/- ; బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 25,000/-

శ్రీమతి మేడపాటి సాయి కుమారికి చెందివుండి తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ రూరల్ మండలం, రమణయ్యపేట గ్రామం, ఎపియస్‌పి ఎదురుగా, బాలాజీ నగర్, నాల్గవ స్ట్రీట్, డోర్ నం. 2-344/01 దగ్గర, ఫ్లాట్ నం. 3, ఆర్.యస్. నం. 41/12, 41/13 వద్ద గల 233.50 చ.గజాల విస్తీర్ణం గల ఖాళీ నివాస భూమి. సరిహద్దులు : ఉత్తరం : ఎం.వి. సీతమహాలక్ష్మి సైట్, దక్షిణం : 25అ. వెడల్పు రోడ్, తూర్పు : మేడపాటి కృష్ణకుమారి సైట్, పశ్చిమం : ఫ్లాట్ నం.2 సైట్.

రిజర్వు ధర : రూ. 44,30,000/- ; బయానా : రూ. 4,43,000/- ; బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 50,000/-

తెలిసిన తాకట్టు రుణభారాలు: లేవు

వేలం తేది : 28-10-2026, వేలం ఉ. 11.00 గం.ల నుండి మ. 03.00 గం.ల మధ్య (10 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో)

బిడ్ మరియు బయానా దాఖలుకు చివరి తేది: 27-10-2026, ఉ. 10.30 గం. వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : 22-10-2026న ఉ. 11.00 గం.ల నుండి మ. 01.00 గం.ల వరకు ముందస్తు అపాయింట్‌మెంట్‌తో

ఏవైనా స్పష్టీకరణలు లేదా తదుపరి వివరాల కొరకు అధీకృత అధికారి మరియు చీఫ్ మేనేజర్ వారిని టెలిఫోన్ 040-23421635 & Cell: 88771 71915 లో సంప్రదించండి మరియు బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s PSB Alliance వారిని వెబ్ పోర్టల్ https://BAANKNET.comలో కూడా సంప్రదించవచ్చు. ఆసక్తి గల బిడ్డర్లు ఇ–వేలం తేదీకి ముందు https://BAANKNET.comలో ఏర్పాటు చేసిన మార్గదర్శకాల ప్రకారం ఇ–వేలం వెబ్‌సైట్‌లో తమంతటతాము నమోదు చేసుకున్నట్లు మరియు సర్వీస్ ప్రొవైడర్ ద్వారా ఏర్పాటు చేయబడిన వర్చ్యువల్ వ్యాలెట్‌లో బయానా డిపాజిట్ చేసినట్లు రూఢీ చేసుకోవాలి. అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ లింక్ https://www.bankofbaroda.bank.in/e-auction రిఫర్ చేయండి / దర్శించండి.

ప్రదేశం : హైదరాబాద్,
తేది : 28-09-2026

సం/– అధీకృత అధికారి మరియు చీఫ్ మేనేజర్
బ్యాంక్ ఆఫ్ బరోడా

కైకరం ఎస్‌ఎంసీ ఎన్నికల్లో ఉద్రిక్తత

- జెడ్పీ హైస్కూల్‌లో ముగ్గురు సభ్యుల ఎన్నిక
- అనంతరం నిలిచిన ఎన్నికల ప్రక్రియ
- బహిర్గతమైన కూటమి పార్టీల మధ్య విభేదాలు

చేతుల ఎత్తినవారి ఓట్లను లెక్కిస్తున్న ఉపాధ్యాయుడు

కైకరం హైస్కూలు గేటు ముందు బందోబస్తులో ఉన్న సీఐ రజనీకుమార్, ఎస్సై సూర్యభగవాన్

ఉంగుటూరు: మండలంలోని కైకరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం నిర్వహించిన పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్‌ఎంసీ) ఎన్నికలు ఉద్రిక్తతల నడుమ ముగ్గురు సభ్యుల ఎంపిక తర్వాత అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో గ్రామంలో కూటమి పార్టీల మధ్య నెలకొన్న అంతర్గత వర్గ విభేదాలు బహిర్గతమయ్యాయి.

తాయిలాల పంపిణీ!

అంతర్గతంగా ఆప్కాబ్ చైర్మన్ గన్ని ఆంజనేయులు అనుంగు శిష్యుడు, మాజీ జెడ్పీటీసీ చింతలవాసు వర్గం ఒకవైపు, స్థానిక ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అనుచరుడు, జనసేన నాయకుడు వెజ్జు సుబ్బారావు వర్గం మరోవైపు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఓటర్లను ఆకర్షించేందుకు టీడీపీ వర్గం రూ. 500 నగదు ఇస్తే, జనసేన వర్గం రూ. 500 నగదుతో పాటు చీరలు పంపిణీ చేసినట్లు ప్రచారం జరిగింది. వర్గ విభేదాలతో ఘర్షణలు తలెత్తే అవకాశం ఉందన్న ముందస్తు సమాచారంతో పోలీసులు హైస్కూల్ రోడ్డు ప్రాంతంలో భారీగా మోహరించి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఒకవైపు ఇరువర్గాల నాయకులు తెరవెనుక లాబీయింగ్ నడిపించడంతో పాఠశాల వద్ద తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ ఉద్రిక్తతల మధ్యే ప్రధానోపాధ్యాయుడు చేబ్రోలు శ్రీనివాసరావు ఎన్నికల ప్రక్రియను ప్రారంభించారు.

నిలిచిన ఎన్నికల ప్రక్రియ

అంగవైకల్యం, ఎస్సీ, బీసీ కేటగిరీల నుంచి ముగ్గురు కమిటీ సభ్యులుగా సుభాష్ చంద్రబోస్, కొమరపు రాము, వెలగ కాశీ విశ్వనాథం ఎన్నికయ్యారు. ఎన్నికైన ఈ ముగ్గురూ టీడీపీ (చింతలవాసు) వర్గానికి చెందినవారే కావడం గమనార్హం. నాలుగో కమిటీ సభ్యుడి ఎన్నిక కూడా టీడీపీకి అనుకూలంగా మారుతుండటంతో పైనుంచి వచ్చిన ఆదేశాలతో ఎన్నికను నిలిపివేశారంటూ బహిరంగంగా చర్చించుకున్నారు. అప్పటికే మధ్యాహ్నం 1:30 గంటలు కావడంతో సహనం కోల్పోయిన తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేస్తూ బయటకు వెళ్లిపోయారు. సమీపంలోని నాగమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన భోజనాల వైపు వారు వెళ్లడంతో ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయింది. ఉదయం 7:30 గంటలకే ఉపాధ్యాయులు పాఠశాలకు చేరుకోగా, 9:30 గంటల నుంచి తల్లిదండ్రులు రావడం మొదలుపెట్టారు. మొత్తం 360 మంది ఓటర్లకు గాను సుమారు 190 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం 12:00 గంటలకు ప్రారంభమైన ఎన్నికలు.. 1:30 గంటల ప్రాంతంలో ముగ్గురు సభ్యుల ఎన్నిక తర్వాత నిలిచిపోయినట్లు హెచ్‌ఎం ప్రకటించారు. జనసేన నాయకుడి ప్రోద్బలంతోనే ఉద్దేశపూర్వకంగా ఎన్నికలు ఆపేశారని ప్రచారం జరిగింది. ఈ ఘటనపై ఏలూరు డీవైఈవో రవీంద్ర భారతిని వివరణ కోరగా.. రాష్ట్రవ్యాప్తంగా ఇలా కొన్ని చోట్ల ఎన్నికలు నిలిచిపోయాయని, ప్రభుత్వం మరో తేదీని ప్రకటిస్తుందని తెలిపారు. గణపవరం, భీమడోలు సీఐలు రజనీకుమార్, కృష్ణ, చేబ్రోలు, గణపవరం ఎస్సైలు సూర్యభగవాన్, మణికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించగా.. డీఎస్పీ శ్రావణ్‌రెడ్డి హైస్కూల్ ప్రాంతాన్ని పరిశీలించారు.

ఎస్‌ఎంసీ ఎన్నికల్లో తమ్ముళ్ల దౌర్జన్యం

సింగరాయపాలెం జెడ్పీ హైస్కూల్‌లో కోరం లేక ఎన్నిక వాయిదా

ఎంఈవోతో ఘర్షణ పడుతున్న తెలుగు తమ్ముళ్లు

ముదినేపల్లి రూరల్: పాఠశాల యాజమాన్య కమిటీల ఎన్నికలను సైతం తెలుగు తమ్ముళ్లు రాజకీయమయం చేసేశారు. పెద్దగా ప్రాధాన్యత లేని ఈ ఎన్నికల్లో సైతం ఓటమిని జీర్ణించుకోలేని టీడీపీ వర్గీయులు అక్రమ పద్ధతుల్లో ఎన్నిక వాయిదా పడేలా చేశారు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని సింగరాయపాలెం జెడ్పీ హైస్కూల్ ఎస్‌ఎంసీ ఎన్నికలు మంగళవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థుల తల్లిదండ్రులు 15 మంది సభ్యులను ఎన్నుకోవాల్సి ఉండగా, ఈ సభ్యులు అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్‌ను ఎన్నుకుంటారు. ఎన్నిక ప్రారంభం కాగానే తొలుత నలుగురు సభ్యులను ఎన్నుకున్నారు. వీరంతా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు కావడంతో టీడీపీ వర్గీయులు జీర్ణించుకోలేకపోయారు. దీంతో టీడీపీకి ఆ పార్టీకి చెందిన స్థానిక నాయకులు నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలోకి ప్రవేశించి, ఎన్నిక వాయిదా వేయాలంటూ ప్రధానోపాధ్యాయురాలు, ఎంఈవోను డిమాండ్ చేశారు. ఇది సాధ్యపడదని చెప్పడంతో ఎన్నిక వాయిదాకు మరో ఎత్తుగడ వేశారు. ఓటు వేసేందుకు హాజరైన విద్యార్థుల తల్లిదండ్రుల్లో టీడీపీ మద్దతుదారులను ఎన్నికలు బహిష్కరించాలని కోరడంతో పాటు, తటస్థులను సైతం బెదిరించి బయటకు తీసుకువచ్చారు. దీంతో కోరం లేక విధిలేని పరిస్థితుల్లో అధికారులు ఎన్నికను వాయిదా వేయాల్సి వచ్చింది.

పోలీసుల ప్రేక్షక పాత్ర

ఈ పరిణామంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు బోయిన రామరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలోకి ఓటు హక్కు ఉన్న తల్లిదండ్రులు తప్ప ఇతరులు ప్రవేశించకూడదని, అయినప్పటికీ టీడీపీ వర్గీయులు లోపలికి ఎలా ప్రవేశించారని ప్రశ్నించారు. ఎన్నికల సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షించేందుకు వచ్చిన ఎస్సై సమక్షంలోనే టీడీపీ వర్గీయులు దౌర్జన్యానికి పాల్పడినప్పటికీ, ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఎస్సై ప్రేక్షక పాత్ర వహించడంలోని ఆంతర్యం ఏమిటని నిలదీశారు. తక్షణమే తెలుగు తమ్ముళ్లపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

భీమవరం: కుమారుడి అదృశ్యంపై తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు భీమవరం వన్‌టౌన్ సీఐ ఎ. రమేష్ మంగళవారం తెలిపారు. రాయలం గ్రామానికి చెందిన గొర్లి మణికుమార్‌రాజు స్థానిక ప్రైవేట్ కళాశాలలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 28వ తేదీ రాత్రి మోటార్‌సైకిల్‌పై బయటకు వెళ్లిన మణికుమార్‌రాజు ఎంతసేపటికి తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబసభ్యులు అతని సెల్‌ఫోన్‌కు కాల్ చేయగా.. మరొకరు ఫోన్ లిఫ్ట్ చేసి, పట్టణంలోని బీవీ రాజు విగ్రహం సమీపంలో బైపాస్ రోడ్డులోని యనమదుర్రు డ్రెయిన్ వద్ద బైక్, చెప్పులు పడి ఉన్నట్లు తెలిపారు. దీంతో తండ్రి గొర్లి దుర్గారావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపడుతున్నట్లు సీఐ రమేష్ వెల్లడించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు సెయింట్ థెరిస్సా విద్యార్థినులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రస్థాయి అండర్–19 పోటీలకు సెయింట్ థెరిస్సా జూనియర్ కళాశాలకు చెందిన 20 మంది విద్యార్థినులు కబడ్డీ, వాలీబాల్, హ్యాండ్‌బాల్ జట్లకు ఎంపికయ్యారు. స్థానికంగా జరిగిన జిల్లా జట్ల ఎంపికలో వీరు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ లూర్దుమేరీ తెలిపారు. మంగళవారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినులను ఆమెతో పాటు వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ శిరీష, ఇతర అతిథులు అభినందించారు. కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ విభాగ అధిపతి ఐ. అండాళ్ళు, అండర్–19 స్పోర్ట్స్ సెక్రటరీ కె.జయరాజు పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థినులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్య ప్రతినిధులు

సాక్షి క్లాసిఫైడ్స్

■ కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను (M/F) Premalatha Super Speciality Dental Clinic, Nuzivid లోకల్ వారికి ప్రాధాన్యత. సెల్ : 9848470700. [C-1340801]

■ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన మా సంస్థ SPP లో మార్కెటింగ్ చేయటకు GM లు కావలెను. సంప్రదించండి. ✆ 72784 79999 [B-1317099]

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లైయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.